క్లుప్తంగా

క్రీడలతో శారీరక, మానసికవికాసం



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాజుగౌడ్

జగిత్యాలటౌన్: క్రీడలతో శారీరక, మానసిక వికాసం కలుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ రాజుగౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీస్టేడియంలో జిల్లా స్థాయి పాఠశాల క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో అండర్–14, అండర్–17 బాలబాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో దాదాపు 800 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, జిల్లా క్రీడల కార్యదర్శి చక్రధర్‌రావు, పెటా జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్, పెటా కార్యదర్శి అశోక్, పీడీలు పడాల కృష్ణప్రసాద్, శ్రీనివాస్, లక్ష్మీరాంనాయక్, అజయ్‌బాబు, పాల్గొన్నారు.

వ్యాధుల నియంత్రణకు కృషి చేయాలి



మాట్లాడుతున్న వైద్యాధికారి హరీశ్ కుమార్

ఇబ్రహీంపట్నం: వ్యాధుల నియంత్రణకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైద్యాధికారి హరీశ్ కుమార్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో మండల ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. వర్షాలు కురుస్తున్నందునా ఇంటి పరిసరాల్లో నీళ్లు నిలువ ఉండి దోమల వ్యాప్తి పెరిగి, మలేరియా, డెంగీ, మెదడువ్యాపు, చికెన్‌గున్యా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని గ్రామాల్లో ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు గ్రామస్తులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయభాస్కర్, సుల్తానా, నర్సింగ్ ఆఫీసర్ రాజేందర్, హెల్త్ సూపర్‌వైజర్లు హేమలత, పీహెచ్‌ఎన్ కృపాకర్, ఎంపీహెచ్‌వో సుశీల, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న చైల్డ్‌లైన్ సిబ్బంది

గొల్లపల్లి: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చైల్డ్ హెల్ప్‌లైన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ అధికారి సామల రాజేశం మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ అనేది ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 1098, 18 ఏళ్ల లోపు బాల బాలికల సమస్యలపై పనిచేస్తుందన్నారు. అనంతరం బాల్య వివాహ నిర్మూలనకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, కేసు వర్కర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులు

జగిత్యాల: మానవ జాతి ప్రయోజనం కోసం శాస్త్ర సాంకేతిక ప్రధాన అంశంగా మంగళవారం టీచర్స్ భవన్‌లో జిల్లాలోని వివిధ పాఠశాలలు అంశంపై డ్రామాతో వివరించారు. కాగా, ఇందులో కేజీఆర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు మొదటి స్థానం పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 17,18 తేదీల్లో ఎస్‌ఈఆర్‌టీలో జరుగనున్న రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రోగ్రాంలో పాల్గొనున్నారు. ఈ సందర్భంగా డీఈవో రాము విద్యార్థులను అభినందించి దక్షిణ భారత సైన్స్ డ్రామా పోటీలకు అర్హత సాధించేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రింటర్ల వితరణ

ధర్మపురి: మండలంలోని రాజారం ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ ఉపాధ్యాయులు వెంకటరమణ, చంద్రశేఖర్, కవిత రాధికలు 15 వేల రూ.ల విలువ చేసే హెచ్‌పీ లేజర్ ప్రింటర్లను అందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం చల్ల జనార్దన్, ఉపాధ్యాయులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.



మల్లాపూర్ ఓపెన్‌జిమ్‌లో తుప్పు పట్టిన పరికరం



కోరుట్ల ఓపెన్ జిమ్‌లో దెబ్బతిన్న ఎయిర్ వాకర్

ఓపెన్ జిమ్.. పరికరాలు జామ్..!

కోరుట్లటౌన్/మల్లాపూర్: పట్టణంలోని ఓపెన్ జిమ్‌లో ఉన్న పరికరాలు జామ్ కావడంతో క్రీడాకారులు, పెద్దలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ వాకర్ పరికరం సరిగా కదలడం లేదు. డ్యూయల్ పుల్ చైర్ హ్యాండిల్ రెండు ఉండగా ఒక పరికరం ఒక వైపు, మరో పరికరానికి రెండు వైపుల హ్యాండిల్ విరిగి పోయాయి. ట్విస్టర్ పరికరం దెబ్బతింది. తయాచి స్పిన్నర్ వీల్ పరికరం తిరగడం లేదు. ఇప్పటికైనా మున్సిపల్ సంబంధిత అధికారులు ఓపెన్ జిమ్ పరిశీలించి, మరమ్మతులు చేయించాలని క్రీడాకారులు కోరుతున్నారు.

మల్లాపూర్ మండల కేంద్రంలోని ఓపెన్ జిమ్‌లో తుప్పు పట్టి పరికరం విరిగిపోయి నిరుపయోగంగా మారింది. గ్రామపంచాయతీ నిర్వహణ లోపం, పర్యవేక్షణ లేకపోవడంతో జిమ్‌లోని కొన్ని పరికరాలు నిరుపయోగంగా మారుతున్నాయని యువకులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి తుప్పు పట్టిన పరికరాలను వినియోగించడం వల్ల కుప్పకూలి ప్రమాదాలు జరిగే అవకాశం పొంచి ఉందని, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



రెండు వైపులా హ్యాండిల్ లేని డ్యూయల్ పుల్ చైర్

నట్లు ఊడిపోయిన పరికరం ↓





పిచ్చిమొక్కల తొలగింపు

రాయికల్: పట్టణంలోని ఓపెన్ జిమ్ వద్ద మంగళవారం మున్సిపల్ కమిషనర్ మనోహర్‌గౌడ్ ఆదేశాల మేరకు ఓపెన్ జిమ్ పరిసర ప్రాంతాల్లో పిచ్చిమొక్కలను తొలగించారు. సోమవారం సాక్షిలో 'పిచ్చిమొక్కల మధ్య ఓపెన్ జిమ్' అని ఫొటో స్టోరీ రాగా, స్పందించిన మనోహర్‌గౌడ్ ఓపెన్ జిమ్ పరిసర ప్రాంతాల్లో పిచ్చిమొక్కలు తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా సాక్షికి వాకర్స్, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

సాక్షి స్పందన

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

అడ్లూరికి పొన్నం క్షమాపణలు చెప్పాలి



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్‌టీఎస్ నాయకులు



ధర్మపురిలో మంత్రి పొన్నం దిష్టిబొమ్మ దహనం

కోరుట్ల/కోరుట్ల రూరల్/ గొల్లపల్లి/పెగడపల్లి/వెల్గటూర్/కథలాపూర్: రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ క్షమాపణలు చెప్పాలని దళిత సంఘ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా పలువురు నాయకులు పొన్నం వ్యాఖ్యలను ఖండించారు. కోరుట్లలో ప్రజా సంఘాల జేఏసీ నాయకుడు పేట భాస్కర్,టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వంతడుపుల అంజయ్య, గొల్లపల్లిలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గంగాధర నరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి గొల్లపల్లి నర్సయ్య, పెగడపల్లిలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములుగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తడగొండ తిరుపతి, కథలాపూర్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కాశవత్తుల లక్ష్మీరాజం , వెల్గటూర్‌లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి పొన్నం వ్యాఖ్యలపై వేర్వేరుగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగంగా అడ్లూరికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

మంత్రి పొన్నం దిష్టిబొమ్మ దహనం

ధర్మపురి: రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ పొన్నం దిష్టిబొమ్మను ఎమ్మార్పీఎస్ నాయకులు దహనం చేశారు. మండలశాఖ అధ్యక్షుడు చెందోలి శ్రీనివాస్ మాట్లాడుతూ .. మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌పై మాట్లాడడం సరికాదని, మంత్రి వర్గం నుంచి పొన్నం బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మొలంగూరి రమేశ్, రాయిల్ల రవికుమార్, పురుషోత్తం బత్తిని నరేశ్ పాల్గొన్నారు.

చాగంటి ఆధ్యాత్మిక సభకు తరలిరావాలి



సభా స్థలం పరిశీలిస్తున్న మంత్రి అడ్లూరి

ధర్మపురి: ఈనెల 11,12 తేదీల్లో ధర్మపురి పుణ్య క్షేత్రంలో జరుగనున్న చాగంటి కోటేశ్వర్‌రావు ఆధ్యాత్మిక ప్రవచనముల కార్యక్రమానికి భక్తులు భారీగా తరలిరావాలని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్‌కుమార్ అన్నారు. స్థానిక బ్రాహ్మణ సంఘం పక్కనున్న శ్రీ మఠం స్థలంలో ఏర్పాటు చేయనున్న వేదికను నాయకులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, నాయకులు ఎస్ దినేశ్, వేముల రాజు తదితరులున్నారు.

న్యాయవాదుల విధులు బహిష్కరణ



నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

మెట్‌పల్లి: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని నిరసిస్తూ పట్టణంలో న్యాయవాదులు మంగళవారం విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కంతి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ఏర్పాటైనా న్యాయ వ్యవస్థను కించపరిస్తే సహించేదిలేదన్నారు. ప్రజలంతా న్యాయ వ్యవస్థను గౌరవించాలన్నారు. కార్యక్రమంలో తోగిటి రాజశేఖర్, పసునూరి శ్రీనివాస్,అబ్దుల్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి హేయమైన చర్య

జగిత్యాలటౌన్: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడి హేయమైన చర్య అని, మతోన్మాదుల ప్రోద్బలంతో జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాళ్ల భూమేశ్వర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో డీహెచ్‌పీఎస్ (దళిత హక్కుల పోరాట సమితి) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ దాడి ఘటనను దేశంలోని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మునుగూరి హన్మంతు, నాయకులు పాల్గొన్నారు.

మల్లాపూర్: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయిపై దాడి గర్హనీయమని అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు పులేరి రాము అన్నారు. మంగళవారం మల్లాపూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఎంఆర్‌పీఎస్,అంబేద్కర్ యూత్ నాయకులు, దళిత యువకులతో కలిసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాట్ల శ్రీనివాస్, ఆకుతోట నర్సయ్య, బండారి రమేశ్, మాట్ల బుచ్చయ్య, దళిత రాజు, రంజిత్, ప్రభాకర్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి జీవితం ఎందరికో స్ఫూర్తి



వాల్మీకి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే

జగిత్యాలరూరల్: వాల్మీకి జీవితం ఈ సృష్టి ఉన్నంత కాలం స్ఫూర్తినిస్తుందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలం అంతర్గాంలో వాల్మీకి బోయ సంఘంలో ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సామాన్య ప్రజలకు రామాయణం అర్థమయ్యే విధంగా రామాయణాన్ని రచించింది వాల్మీకి అన్నారు. కార్యక్రమంలో నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, భూపెల్లి శ్రీనివాస్, నారాయణ, శేఖర్ రెడ్డి, రాజిరెడ్డి, మల్లేషం, పడిగెల స్వామిరెడ్డి పాల్గొన్నారు.

పోలీస్ హెడ్ క్వార్టర్‌లో జయంతి వేడుకలు

జగిత్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌బీ డీఎస్పీ వెంకటరమణ వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సైబర్ క్రైం డీఎస్పీ వెంకటరమణ, సిఐలు శ్రీనివాస్, ఆరీఫ్ అలీఖాన్, రఫీక్ ఖాన్, శ్రీధర్, ఆర్ఐలు, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

భీంరాజ్‌పల్లిలో..

గొల్లపల్లి: వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు మండలంలోని భీంరాజ్‌పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు కంది వెంకటేశం, బొమ్మన వెంకటేశం, అల్లాటి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లేని ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు



ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న ఏవో

ఇబ్రహీంపట్నం: నాణ్యత లేని ఎరువులను క్రిమిసంహార మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మాపూర్‌లో ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌లను , బిల్లు పుస్తకాలను పరిశీలించారు. కాలం చెల్లిన రసాయన ఎరువులను అమ్మరాదని, నకిలీ ఎరువులను , విత్తనాలను అమ్మితే చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటించకపోతే ఫర్టిలైజర్ డీలర్‌షిప్‌ను రద్దు చేస్తామని ఎరువుల దుకాణాల యాజమానికి తెలిపారు.

కాంగ్రెస్ కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

కథలాపూర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపునకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పీసీసీ కార్యవర్గసభ్యుడు తొట్ల అంజయ్య కోరారు. మంగళవారం కథలాపూర్ మండలం భూషణరావుపేట, గంభీర్‌పూర్, తాండ్ర్యాల, సిరికొండ, దూలూర్, దుంపేట గ్రామాల్లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు పర్యటించి గ్రామస్థాయి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడేవారికి నామినేటేడ్ పదవులు వరిస్తాయన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కాయితి నాగరాజు, ఎం.డీ అజీమ్, నారాయణరెడ్డి, వాకిటి రాజారెడ్డి, గోపిడి మాధవరెడ్డి, స్వామిరెడ్డి, చిన్నారెడ్డి, మోహన్, అశోక్, శ్రీనివాస్, మారుతిరెడ్డి పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఎదుగుదల

రాయికల్: పోషకాహార పదార్థాలతోనే ప్రతీ ఒక్కరు ఎదుగుదల మొదలవుతుందని సీడీపీవో మమత అన్నారు. రాయికల్ మండలం తాట్లవాయి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మాస కార్యక్రమంలో భాగంగా పోషకాహార పదార్థాలపై గర్భిణులు, తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సువర్ణ, టీచర్లు సుజాత, చిట్టెమ్మ ,విజయ తదితరులు పాల్గొన్నారు.

వరి పొలాలు పరిశీలన

మెట్‌పల్లి రూరల్: మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో దోమ పోటుకు గురైన వరి పొలాలను పొలాస పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు మంగళవారం పరిశీలించారు. వరి పొలాలు దోమ పోటుకు గురైతే రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, అధికారులు స్వామి, మధుకర్, దీపిక, నరేశ్, రైతులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులకు సన్మానం

రాయికల్: పట్టణంలోని వివేకవర్ధిని ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఆర్మూర్ శివకుమార్, , అనుపురం శ్రీకర్ గ్రూప్–2 లో ఉద్యోగం సాధించగా మంగళవారం పాఠశాలలో వీరిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కైరం సత్యం గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొలాలు నాశనం చేస్తున్నాయని ఫిర్యాదు

మల్యాల: మండలంలోని నూకపల్లి, రామన్నపేట శివారులోని పంట పొలాలను గ్రామంలోని వరహాలు నాశనం చేస్తున్నాయని పలువురు రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పంట కోత దశలో నిత్యం పొలాల్లో తిరుగుతుండడంతో పొలాలు దెబ్బతింటున్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతుల గోడు ప్రభుత్వానికి పట్టదా.?

మల్లాపూర్: రైతుల గోడు రాష్ట్ర ప్రభుత్వానికి పట్టడం లేదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మల్లాపూర్‌లో మాట్లాడారు. అకాల వర్షాలతో కోత దశలో మొక్కజొన్న పూర్తిగా దెబ్బతిని దిగుబడి రాక రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారన్నారు. దళారులు మద్దతు ధర కంటే తక్కువకే మొక్కజొన్న కొనుగోలు చేస్తుండడంతో రైతులకు కనీసం పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదని వాపోయారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్లు వేంపేట నర్సారెడ్డి, బద్దం అంజిరెడ్డి, సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

పెగడపల్లి: మండల కేంద్రంలోని పాతబస్తీ హనుమాన్ ఆలయ పునర్నిర్మాణం కోసం మండల కేంద్రానికి చెందిన రాచూరి ఆంజనేయులు–సునీత దంపతులు రూ. 20,116 మంగళవారం ఆలయ కమిటీ చైర్మన్ వొరుగల శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు ధాతలను అభినందించి సన్మానించారు.

పూర్వ విద్యార్థికి అభినందన

కోరుట్లటౌన్: పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థి తాండ్ర శ్రావణ్‌సాయిని స్కూల్ యాజమాన్యం మంగళవారం సన్మానించారు. తాండ్ర శ్రావణ్‌సాయి ఇటీవల హైదరాబాద్ కిమ్స్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్. సీటు సాధించడం అభినందనీయమని స్కూల్ వ్యవస్థాపకులు తుమ్మనపెల్లి సత్యనారాయణ అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ టి. మనోజ్‌కుమార్, ప్రిన్సిపాల్ ఎస్. గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం

కథలాపూర్: బీసీల ఆకాంక్షలను నెరవేర్చేలా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం కథలాపూర్‌లో మాట్లాడారు. జనాభా ప్రకారం బీసీలకు 42 శాతం అమలు చేయాల్సిందేనన్నారు. ఓట్ల కోసం బీసీలను వాడుకోవాలని చూసే పార్టీలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. బీసీలకు ఎన్నికల్లో, ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.

పంట పొలాల దారికి అధికారుల పరిష్కారం

సారంగాపూర్: మండలంలోని కోనాపూర్ శివారులోని సర్వే నంబర్ 134లోని ప్రభుత్వ భూమి నుంచి రైతుల పంట పొలాలకు వెళ్లే రహదారికి తహసీల్దార్ వాహిదొద్దీన్, ఆర్ఐ వెంకటేశ్ మంగళవారం పరిష్కరించారు. పంట పొలాలకు వెళ్లే దారిలో కొంత మంది రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ, కింది రైతులను వెళ్లకుండా ఇబ్బందిపెడుతున్నారని పలువురు రైతులు తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో ఈ సమస్యపై చాల రోజులుగా రెవెన్యూ అధికారులు రైతులతో చర్చలు నిర్వహించి చివరికి పాత రహదారి ఎలా ఉందో అదే పద్ధతిలో రైతులు పంట పొలాలకు వెళ్లే దారిని వాడుకోవాలని రైతుల సమక్షంలో నిర్ణయించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

నూతన ఏవోకు సన్మానం

మేడిపల్లి: భీమారం మండలానికి వ్యవసాయాధికారి నూతనంగా నియమితులైనా కీర్తి కుమారి ని మండల ఫర్టిలైజర్ యూనియన్ సభ్యులు మన్నెగూడెంలో మంగళవారం కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రేండ్ల మధు, రాజశేఖర్,-రామకృష్ణ, నగేశ్, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పాలన అధికారికి సన్మానం

మల్లాపూర్: మండలంలోని సాతారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టిన గ్రామ పాలన అధికారి ప్రసాద్‌ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



జగిత్యాలరూరల్: మండలంలోని లక్ష్మీపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మీపూర్, జాబితాపూర్, ధర్మారం, తిమ్మాపూర్ గ్రామాల్లో బుధవారం ఉదయం 8.30 గంటల నుండి 11.30 గంటల వరకు విద్యుత్‌సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సుందర్ తెలిపారు.

మల్యాల: మండలంలోని మద్దుట్ల సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగనుందని విద్యుత్ ఏఈ ఆకునూరి శ్రీనివాస్ తెలిపారు.

నామినేషన్లకు ఏర్పాట్లు

రాయికల్: మండల పరిషత్ కార్యాలయంలో 14 ఎంపీటీసీ స్థానాలకు ఈ నెల 9 నుంచి జరగబోయే నామినేషన్ ప్రక్రియ పై మంగళవారం ఎంపీడీవో చిరంజీవి ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లను మండల పరిషత్ కార్యాలయంలో వేయాలని తప్పనిసరిగా సెల్ఫ్ డిక్లరేషన్ ఫాం అందజేయాలని అదేవిధంగా తప్పనిసరిగా బ్యాంక్ అకౌంట్ నూతనంగా తీయాలని సూచించారు. అంతేకాకుండా ఎస్సీ, బీసీ, ఎస్టీ అభ్యర్థులు తప్పనిసరిగా కుల ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలని సూచించారు.

వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

కథలాపూర్: మండలంలోని గంభీర్‌పూర్‌లో శ్రీ వేంకటేశ్వరస్వామి రథోత్సవం మంగళవారం భక్తజన సందడిలో వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు అందుకున్న స్వామివారు రథంపై ఆశీనులయ్యారు. రథంపై ఉన్న స్వామివారిని భక్తులు దర్శించుకుని టెంకాయలు కొట్టారు. ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో అర్చకులు మాధవచార్యులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.